

చిన్నరావులపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

# బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

బీబీనగర్, నవంబర్ 20 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలయని ఆయన సతీమణి వనిత మండలంలోని చిన్నరావుపల్లిలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ సతీశ్, సర్పంచ్ బక్కన్న బాలమణిదేవదాస్, ఉప సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె నరేందర్‌రెడ్డి, నాయకులు బెజ్జం శ్రీనివాస్, సోమారం శంకర్, మద్దూరి జంగయ్య పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, రేవనపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జి తడక రమేశ్, కౌన్సిలర్లు దారెడ్డి మంజులావేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రంగౌడ్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశంగౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్, మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, యువజన విభాగం జిల్లా నాయకులు చింతకింది కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రంయాదవ్, కో ఆప్షన్ సభ్యుడు జల్ది నరసింహ, రావుల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని 18, 23, 32 వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అందె శంకర్, గోమారి సుధాకర్‌రెడ్డి, నాయకులు సుభాశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



భూదాన్ పోచంపల్లి : ముక్తాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి



భువనగిరి అర్బన్ : 23వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి సిటీ : పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు సుజిత్‌రావు

# ట్రిపుల్ ఆర్ ఉద్యమం బూటకం

- అదో రాజకీయ నాటకం
- ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కేంద్రానిదే..
- అలైన్‌మెంట్ మార్చాలని చేసిన మున్సిపల్ తీర్మానం తిరస్కరణ
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 20: రాయగిరి సమీపంలో జరిగిన ట్రిపుల్ ఆర్ ఉద్యమం బూటకమని.. ఇదో రాజకీయ నాటకమని బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని రాయగిరికి చెందిన త్రిబుల్ ఆర్ బాధితులు బాల్‌నర్సింహ, బాలరాజు సోమవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. 27 నియోజకవర్గాల ఎమ్మెల్యేల పరిధి నుంచి వెళ్లే ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ బాధ్యత కేంద్రానిదేనన్నారు. కేంద్రం ఇచ్చిన అలైన్‌మెంట్ మార్చే అధికారం ఎమ్మెల్యేలకు లేదని వివరించారు. రాయగిరి గ్రామ సమీపం నుంచి వెళ్తున్న ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని మున్సిపాలిటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే తిరస్కరించిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ట్రిపుల్ ఆర్ విషయంపై రైతులను రెచ్చగొట్టి లేనిపోని కేసులు పెట్టించారని చెప్పారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చే విధానం రాష్ట్రం ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఈ ప్రాంత రైతులు భూములు పోతే వాటి నగదు ఇచ్చే విషయం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని, ఈ విషయంపై రైతుల పక్షాన ఉంటానని హామీ ఇచ్చారు.

## పబ్బం గడుపుకొంటున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

ట్రిపుల్ ఆర్ నాటకంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ విషయంపై ఆందోళన చేసి ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనే భ్రమలో ఉన్నారని, ప్రజలు మోసపోరని చెప్పారు. ట్రిపుల్ ఆర్ బాధితుల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని అన్యాయం జరుగకుండా అండగా నిలుస్తుందని వివరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బుడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టింది ప్రతిపక్ష నాయకులే..

- రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు అమరేందర్





భువనగిరిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు అమరేందర్, పక్కన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

భువనగిరి అర్బన్, నవంబర్ 20 : ట్రిపుల్ ఆర్ ఉద్యమంతో రాయగిరి రైతులను రెచ్చగొట్టి కేసుల వరకు తీసుకొచ్చింది కాంగ్రెస్, బీజేపీ నాయకులేనని రైతు బంధు సమతి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ అన్నారు. పట్టణ పరిధిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో త్రిబుల్ ఆర్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయగిరికి చెందిన ట్రిపుల్ రైతులు బీఆర్‌ఎస్ వెంటే ఉంటానని, పూర్తి మద్దతు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికే ఉంటుందని చెప్పారు. ట్రిపుల్ ఆర్ విషయంలో కేసు నమోదైన బాల్‌నర్సింహ పేరిట ఎలాంటి భూమి లేదని చెప్పాడన్నారు. భువనగిరి ఎమ్మెల్యే రైతుల పక్షాన ఎల్లవేళలా ఉంటాడని, అలాంటి రైతులకు అన్యాయం జరుగుతుంటే చూసే వ్యక్తి కాదని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కేసులు ఇరుకున్న వ్యక్తులకు కేవలం ప్లాట్లు మాత్రమే ఉన్నాయని, వారి పేరున భూములు లేవని వివరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రైతు బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

### తప్పిదాల వల్లనే కేసులు నమోదు

ట్రిపుల్ ఆర్ ధర్నాలో మమ్ములను రెచ్చగొట్టడంతో చేసిన తప్పదాల వల్ల మాపై కేసులు పెట్టారు. నాపేరు మీద ఎలాంటి భూమి లేదు. ట్రిపుల్ ఆర్ విషయంపై తన తరపున అన్యాయం జరుగుతున్నట్లు రుజువు చేస్తే దేనికైన సిద్ధమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నాతో చెప్పడంతో స్వయంగా కలిసి విషయాన్ని వివరించాను. ట్రిపుల్ ఆర్ విషయంలో మాకు న్యాయం జరిగే వరకు పూర్తి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

– బాల్‌నర్సింహ, రైతు రాయగిరి.
ట్రిపుల్ ఆర్ బాధితుడు

## బీఆర్‌ఎస్‌లో చేరికలు



కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 20 : మండలంలోని భట్టుగూడెం కాంగ్రెస్, బీజేపీకి చెందిన 250 మంది హెచ్‌ఎస్‌ఐల్ పరిశ్రమ అధ్యక్షుడు చాంద్‌ఖాన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

## కార్తీక వనభోజనాలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 20 : మండలంలోని జలాల్పూర్‌లో కర్ణ భక్త బసవేశ్వర మైత్రి సేన ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సోమవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మద్దెలమ్మ దేవి ఆలయ చైర్మన్ రుద్ర చెన్నకేశవులు, కర్ణ భక్త బసవేశ్వర మైత్రి సేన అధ్యక్షుడు సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.



జలాల్పూర్‌లో కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

బీబీనగర్, నవంబర్ 20 : మండలంలోని పగిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో కిలోమీటర్ నంబర్. 226/18 వద్ద సోమవారం రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి గాయపడగా చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. వ్యక్తి వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని, తెలుపు రంగు షర్టు, నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడని చెప్పాడు. ఆచూకీ తెలిస్తే 9848222169, 8712568454 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.